సాక్షి
యాదాద్రి భువనగిరి

మంగళవారం । 4 । జూలై । 2023



పర్యాటక కేంద్రంగా బుద్ధవనం

బుద్ధవనాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని టీఎస్‌టీడీసీ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. - 8లో



బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. - 9లో

గరిష్టం/కనిష్టం
35° / 25°

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

6న మత్స్యగిరిలో దుకాణాల వేలం

వలిగొండ : మండలంలోని మత్స్యగిరి క్షేత్రంలో దుకాణాల వేలం ఈనెల 6న నిర్వహించనున్నట్లు ఈఓ మోహన్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొమ్మలు, పాటల క్యాసెట్లు, మణిహారం, తలనీలాలు, వాహనాల పూజా సామగ్రి, కొబ్బరి చిప్పలు, కూల్ డ్రింక్స్, హోటల్ నిర్వాహణ, కొబ్బరికాయల విక్రయం, వాహనాల టోల్‌గేట్, ఫొటో స్టూడియో నిర్వాహణ తదితర దుకాణాలకు బహిరంగ వేలం ఉంటుందన్నారు. పూర్తి వివరాల కోసం దేవస్థానం ఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలన



కార్యాలయానికి వచ్చిన అభ్యర్థులు

భువనగిరి : సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయం, మండల వనరుల కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సిస్టం అనలిస్టు, అసిస్టెంట్ ప్రోగ్రామర్ల నియామకం కోసం సోమవారం డీఈఓ కార్యాలయంలో సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు. 13 రకాల పోస్టులకు 1:3 చొప్పున అభ్యర్థులను పిలిచారు. 33 మందికి గాను తొలిరోజు 26 మంది సర్టిఫికెట్లను పరిశీలించారు. మిగిలిన వారి సర్టిఫికెట్లు నేడు పరిశీలించనున్నారు. ప్రతి కేటగిరీలో అభ్యర్థుల జాబితాను ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరిస్తామని డీఈఓ నారాయణరెడ్డి తెలిపారు. ఎంపికైన వారు ఈ నెల 14వ తేదిన విధుల్లో చేరనున్నారు.

శివాలయంలో పూజలు



స్ఫటిక లింగానికి పూజ చేస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట రూరల్ : యాదాద్రి క్షేత్రానికి అనుబంధంగా ఉన్న శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి నిత్యకైంకర్యాలు నిర్వహించిన అనంతరం రుద్రహవనం, అర్చనలు, అభిషేకం చేశారు. స్ఫటిక లింగానికి అర్చకులు పూజలు నిర్వహించారు. అదే విధంగా యాదాద్రీశుడి ప్రధానాలయంలోనూ సంప్రదాయ పూజలు కొనసాగాయి. పూజల ద్వారా రూ. 27,61,744 సమకూరిందని దేవస్థానం అధికారులు వెల్లడించారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అక్షితి



అక్షితిని అభినందిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలోని శ్రీ ఆర్‌కే ఆస్పత్రికి చెందిన డాక్టర్ చావా రాజ్‌కుమార్, డాక్టర్ చావా అశ్లేష కుమార్తె అక్షితి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో పేరు నమోదైంది. స్థానిక అకాడమిక్ హైట్స్ స్కూల్‌లో 3వ తరగతి చదువుతున్న అక్షితి 4 నిమిషాల 35 సెకండ్లలో 194 దేశాలు, వాటి రాజధానుల పేర్లు చెప్పి చిన్న వయస్సులో ఘనత సాధించింది. అక్షితిని సోమవారం మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, దీపక్ తివారీ, డీసీపీ రాజేష్‌చంద్ర అభినందించారు.


తనపై ఆరోపణలు అవాస్తవమని తేలింది



డీపీఓ ఇచ్చిన లెటర్ చూపుతున్న సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత

మోటకొండూర్: మోటకొండూర్ అభివృద్ధే ధ్యేయమని సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ వద్ద పాలకవర్గ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు మాజీ ఉపసర్పంచ్, పలువురు వార్డు సభ్యులు తనపై ఆరోపణలు చేశారని, డీపీఓ విచారణ జరిపి అవకతవకలు జరగలేదని లెటర్ ఇచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుగ్గ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు కాంబోజు నాగరాజు, జంగవెల్లి జహంగీర్, బీరకాయల మల్లేష్, జంపాల సత్తమ్మ, మోటె నర్సమ్మ పాల్గొన్నారు.

• జయజయ సాయి





గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం భువనగిరిలోని సాయిబాబా ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అవసరం మేరకు ఎరువులు, విత్తనాలు

• కలెక్టర్ పమేలా సత్పతి



మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరిటౌన్ : రైతులకు అవసరం మేరకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎరువులు, విత్తనాల స్టాక్, నకిలీ విత్తనాలకు తీసుకుంటున్న చర్యలు, హరితహారం, గృహలక్ష్మి పథకం, సీఎంఆర్, బీసీ కులవృత్తిదారులకు ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డీలర్ల వద్ద ఎరువుల స్టాక్ వివరాలు ఏరోజుకారోజు సేకరిస్తున్నామని, నకిలీ విత్తనాలు విక్రయించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. లక్ష రూపాయల ఆర్థిక సాయం కోసం బీసీ కులవృత్తిదారుల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుందని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేస్తున్నట్లు చెప్పారు. వివరాలను ఏరోజుకారోజు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు వివరించారు. రెండవ విడత పంపిణీ చేసిన గొర్రెలకు జియో ట్యాగింగ్ చేస్తామని, లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు చెప్పారు. సీఎంఆర్ గడువులోపు పూర్తయ్యేలా చూస్తామన్నారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సిబ్బంది లేక.. సేవలందక

మున్సిపాలిటీల్లో సగానికి పైగా ఖాళీలు

- కీలక పోస్టులన్నీ డిప్యుటేషన్‌పైనే..
- వారంలో ఒకటి, రెండు రోజులే అందుబాటులో
- పరిష్కారం కాని ప్రజా సమస్యలు
- కుంటుపడుతున్న అభివృద్ధి



సాక్షి, యాదాద్రి : మున్సిపాలిటీల్లో సిబ్బంది కొరత వేధిస్తోంది. కమిషనర్ సహా మేనేజర్, టీపీఓ, శానిటరీ ఇన్‌స్పెక్టర్, డీఈ, ఏఈ, టెక్నికల్ ఆఫీసర్, అకౌంటెంట్ వంటి కీలక పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. దీంతో ఇన్‌చార్జిలు, డిప్యూటేషన్ అధికారులతో నెట్టుకొస్తున్నారు. వారు కూడా సరిగా అందుబాటులో ఉండక అభివృద్ధి పనులు, పౌర సేవలపై ప్రభావం చూపుతోంది. జిల్లాలో భువనగిరి మున్సిపాలిటీ ఉండగా నాలుగేళ్ల క్రితం నూతనంగా చౌటుప్పల్, యాదగిరిగుట్ట, ఆలేరు, మోత్కూరు, భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీలు ఏర్పడ్డాయి. వీటికి ప్రజా అవసరాలకు అనుగుణంగా అధికారులు, సిబ్బందిని నియమించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

భువనగిరిలో 93 ఖాళీలు

భువనగిరి మున్సిపాలిటీలో మొత్తం 173 పోస్టులు ఉన్నాయి. వాటిలో ప్రస్తుతం 93 ఖాళీగా ఉన్నాయి. పట్టణ ప్రణాళిక విభాగం అధికారి కృష్ణవేణికి చౌటుప్పల్ బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆమె వారానికి రెండు రోజుల చౌటుప్పల్ వెళ్తుంటారు. ఇక టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ వారంలో రెండు రోజులు నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ బాధ్యతలు చూస్తున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఇద్దరు ఉండగా ఒకరు కోదాడకు డిప్యూటేషన్‌పై వెళ్లారు.

ఆలేరులో..

సీనియర్ అసిస్టెంట్, హెల్త్ అసిస్టెంట్, ఫిట్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అసిస్టెంట్ ఇంజనీరు శ్రీరాములు భూదాన్‌పోచంపల్లి నుంచి డిప్యూటేషన్‌పై వచ్చారు. ఇతను సోమ, మంగళ, బుధవారం మూడు రోజులు ఆలేరు బాధ్యతలు చూస్తుంటారు. అకౌంటెంట్ లాంగ్ లీవ్ పెట్టారు. మేనేజర్ హైదరాబాద్ బడంపేట నుంచి డిప్యూటేషన్‌పై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు జూనియర్ అసిస్టెంట్ బాధ్యతలు అప్పగించారు.

భూదాన్‌పోచంపల్లిలో ప్రధాన పోస్టులన్నింటికీ ఇన్‌చార్జీలే..

జూనియర్ అకౌంటెంట్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జూనియర్ అకౌంటెంట్ చౌటుప్పల్ నుంచి డిప్యూటేషన్‌పై వారంలో రెండు రోజులు ఇక్కడికి వస్తుంటారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మేడ్చల్ నుంచి డిప్యూటేషన్‌పై వారంలో రెండు రోజులు వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. భువనగిరి మున్సిపల్ ఏఈఓ వారంలో మూడు రోజులు మోత్కూరు బాధ్యతలు చూస్తున్నారు.

యాదగిరిగుట్టలో ఇలా..

హెల్త్ అసిసెంట్, టెక్నికల్ ఆఫీసర్, ఫిట్టర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ ఇంజనీర్, టీపీఓ, అకౌంటెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆలేరు మున్సిపాలిటీలో పని చేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ వారంలో మూడు రోజులు యాదగిరిగుట్ట బాధ్యతలు చూస్తున్నాడు. ఇక భువనగిరిలో విధులు నిర్వహిస్తున్న అకౌంటెంట్‌కు యాదగిరిగుట్ట బాధ్యతలు అప్పగించారు. ఇక భువనగిరి మున్సిపల్ మేనేజర్ డిప్యూటేషన్‌పై వచ్చి ఇక్కడే రెగ్యులర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. భువనగిరిలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ డిప్యూటేషన్‌పై వచ్చాడు. ఇతనికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాధ్యతలు అప్పగించారు. టౌన్ ప్లానింగ్ అధికారి దినేష్ షాద్‌నగర్ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చారు. సోమ, మంగళవారం ఆలేరు, బుధ, గురు వారాల్లో ఇబ్రహీంపట్నం, శుక్ర, శనివారం షాద్‌నగర్‌లో పని చేస్తున్నారు.

చౌటుప్పల్‌లో ఆరుగురే..

మున్సిపాలిటీకి 18 పోస్టులు మంజూరయ్యాయి. ఇందులో 12 పోస్టులు ఖాళీ ఉన్నాయి. టీపీఓ బాధ్యతలను భువనగిరి టీపీఓ చూస్తున్నాడు. ఇతను వారంలో రోజులు ఇక్కడ పని చేస్తున్నారు. ఇక అకౌంటెంట్‌గా భూదాన్‌పోచంపల్లికి చెందిన అకౌంటెంట్ డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. వారంలో మూడు రోజులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు.

మోత్కూర్‌కు కమిషనరే లేరు..

మేనేజర్, బిల్ కలెక్టర్ పోస్టులు మాత్రమే మంజూరయ్యాయి. కమిషనర్ పోస్టు భర్తీ చేయకపోవడతో మేనేజర్‌కు ఇన్‌చార్జ్ ఇచ్చారు. బిల్ కలెక్టర్ పోస్టులో ఎవ్వరూ లేరు. టీపీఓ బాధ్యతలను కోదాడ టీపీఓ చూస్తున్నారు. ఇతను వారంలో రెండు సార్లు మోత్కూరు వస్తుంటారు. అదే విధంగా భువనగిరి అకౌంటెంట్‌ను మోత్కూరుకు ఇన్‌చార్జిగా నియమించగా ఆమె కూడా లాంగ్ లీవ్ పెట్టి వెళ్లారు. ఇక మోత్కూరు మండల పంచాయతీరాజ్ ఏఈకి మున్సిపల్ ఏఈ బాధ్యతలు అప్పజెప్పారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు మరి కొన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో ఎవ్వరినీ నియమించలేదు. ఇన్‌చార్జిలే చూస్తున్నారు.

నిరుపేదలందరికీ స్థలాలు, ఇళ్లు ఇవ్వాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

• ప్రజాసంఘాల ధర్నా

భువనగిరిటౌన్ : ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా పేదల బతుకులు మాత్రం మారడం లేదన్నారు. ఎన్నికల సమయంలో హామీలు గుప్పిస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. అర్హులందరికీ 120 గజాల స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి రాష్ట్రం రూ.5 లక్షలు, కేంద్రం రూ.10లక్షలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు. గుండాల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 168లో 28 ఎకరాల భూమి సేద్యం చేసుకుంటున్న దళితులందరికీ పట్టాలు జారీ చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ, ఆర్డీఓకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నర్సింహ, గడ్డం వెంకటేష్, అన్నంపట్ల కృష్ణ, సందెల రాజేష్, ఎండీ పాషా, గూడూరు అంజిరెడ్డి, సిరపంగి స్వామి, బొడ్డుపల్లి వెంకటేష్, బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు,కోట రామచంద్రారెడ్డి, పల్లెర్ల అంజయ్య, బోడభాగ్య, మాయ కృష్ణ, ధూపాటి వెంకటేష్, రాగీర్ కిష్టయ్య, బొజ్జ బాలయ్య, కూకుట్ల చొక్కా కుమారి పాల్గొన్నారు.

‘తక్కువ మందితో ఎక్కువ పని చేయిస్తున్నారు’

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. తక్కువ సిబ్బందితో ఎక్కువ పని చేయిస్తున్నారని ఆరోపించారు. పైగా శానిటేషన్ అధికారులు తమను బెదిరిస్తున్నట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, కార్మిక సంఘం అధ్యక్షులు పేరబోయిన స్వామి, అయిలమ్మ, అండాలు, తిరుమల, చంద్రకళ, కళమ్మ, రామచందర్, జయమ్మ పాల్గొన్నారు.

చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

• ఆర్‌డీడీ వెంకటేశం



సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌డీడీ వెంకటేశం

మోత్కూరు : చేనేత కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేతకు చేయూత, చేనేత మిత్ర, చేనేత బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హ్యాండ్లూమ్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ (ఆర్‌డీడీ) వెంకటేషం సూచించారు. సోమవారం మోత్కూరులోని చేనేత సహకార సంఘంలో నిర్వహించిన చేనేత కళాకారుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. చేనేతకు చేయూత పథకం కింద ప్రతి కార్మికుడు తన వాటాధనం నెలకు రూ.2 వేలు బ్యాంకులో జమ చేస్తే ప్రభుత్వం రూ.4 వేలు ఇస్తుందన్నారు. చేనేత మిత్ర పథకం కింద నూలుపై ఇస్తున్న 40శాతం సబ్సిడీ గతంలో మాదిరిగా కాకుండా నేరుగా కార్మికుని ఖాతాలో నగదు జమ చేస్తుందని చెప్పారు. అలాగే చేనేత బీమా పథకం వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి కార్మికుడికి వర్తింపజేస్తుందని వివరించారు. ఇళ్లు, వర్క్‌షెడ్ లేని వారు పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వీటితో పాటు చేనేతకోసం అనేక పథకాలు ఉన్నట్లు తెలిపారు.జెల్ది రాములు అధ్యక్షతన జరిగిన సదస్సులో చేనేత అసిస్టెంట్ డైరెక్టర్ విద్యాసాగర్, చేనేత సంఘం నాయకులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, గుండు వెంకటనర్సు, కొప్పుల సత్యనారాయణ, మంచె గోవర్ధన్, పోచం కన్నయ్య, గంగుల రాములు, గంగుల నర్సయ్య, చుంచు లక్ష్మయ్య, వెంకటనర్సు, వేముల నర్సయ్య పాల్గొన్నారు.

• రైతు బజారు వెలవెల



భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతుబజార్‌కు కూరగాయలు రావడం లేదు. స్థానికంగా కూరగాయల ఉత్పత్తి లేకపోవడంతో పాటు హైదరాబాద్ మార్కెట్ నుంచి కూడా పెద్దగా రావడం లేదు. రైతు బజార్‌లోని షాపుల నిర్వాహకులు స్థానిక కూరగాయలతో పాటు హైదరాబాద్ నుంచి కూడా కొనుగోలు చేసి తీసుకువచ్చి ఇక్కడ అమ్ముతుంటారు. అయితే, దాదాపు అన్ని కూరగాయలకు రేట్లు పెరగడంతో తీసుకురాలేకపోతున్నారు. దీంతో భువనగిరిలోని రైతుబజార్‌లో కూరగాయల దుకాణాలు మూతబడ్డాయి.

- సాక్షి, ఫొటోగ్రాఫర్, యాదాద్రి భువనగిరి

దేశానికే ఆదర్శం కేసీఆర్ పాలన

- తొమ్మిదేళ్లలో 60 ఏళ్ల బాధలు తీరాయి
- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- ‘పోడు’ రైతులకు పట్టాలు పంపిణీ



పట్టా పుస్తకాలు చూపుతూ ఆనందం వ్యక్తం చేస్తున్న గిరిజనులు



గిరిజనులకు పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, చిత్రంలో విప్ సునీత, సందీప్‌రెడ్డి

భువనగిరిటౌన్ : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ తొమ్మిదేళ్ల పాలనంలో 60 సంవత్సరాల బాధలు తీరాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పరిస్థితి దారుణంగా ఉండేదని, మంచినీళ్లు కూడా దొరికేవి కాదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు ఫ్లోరైడ్ నీటినే తాగాల్సిన దుర్భర పరిస్థితి ఉండేదన్నారు. సాగునీరు లేక వ్యవసాయ రంగం చితికిపోయిందన్నారు. కానీ, స్వరాష్ట్రంలో ఆ ఇబ్బందులన్నీ తొలగిపోయాయన్నారు. గిరిజన సంక్షేమానికి కేసీఆర్ ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. తండాలను పంచాయతీలుగా మార్చారని గుర్తు చేశారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని వివరించారు. పోడు భూములకు సంబంధించి గిరిజనులపై కేసులు ఎత్తివేయాలని కూడా సీఎం ఆదేశించారని తెలిపారు. మొదటి రోజు 128 మందికి పట్టాలు పంపిణీ చేశామని, మిగతావారికి త్వరలో అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

స్వరాష్ట్రంలో అన్ని వర్గాలకు లబ్ధి : విప్ సునీత

తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక గిరిజనులే కాకుండా అన్ని వర్గాల వారికి ప్రభుత్వ ద్వారా లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. తండాల్లో సైతం ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీరు అందుతుందని, గిరిజనుల కోసం గురుకులాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, శ్రీనివాస్‌రెడ్డి, డీసీపీ రాజేశ్ చంద్ర, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అధికారులపై జెడ్పీ చైర్మన్ ఆగ్రహం

పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి వస్తున్నట్లు తనకు సమాచారం ఇవ్వలేదని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ భూపాల్‌రెడ్డిపై జెడ్పీ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కలెక్టరేట్‌కు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన గిరిజన రైతులను పోలీసులు అడ్డుకున్నారు. తహసీల్దార్లు జారీ చేసిన అనుమతిపత్రాలు ఉన్నవారినే అనుమతించారు. కలెక్టరేట్ వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లా ప్రమాదంలో ఉంది

జిల్లా ప్రమాదంలో ఉందని, మూడు శాతం కూడా అడవులు లేవని మంత్రి జగదీశ్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోనే జిల్లా చివరి స్థానంలో ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. అటవీ అధికారులు కూడా సామాజిక అడవుల పెంపకానికి చర్యలు చేపట్టాలని సూచించారు. పోడు భూముల్లో కబ్జాలో ఉన్న రైతులపై కేసులు ఉంటే వాటిని ఎత్తేస్తున్నట్లు సంబంధించిన రికార్డులను అందజేయాలని డీఎఫ్ఓను ఆదేశించారు.

కొందరికే న్యాయం జరిగింది

పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గిరిజన రైతులు చుట్టుముట్టారు. అన్ని అర్హతలున్నా పట్టాలు రాలేదని కొందరు, ఒకే ఇంట్లో ముగ్గురి పేరున భూమి ఉంటే పెద్దోళ్లకు, చిన్నోళ్లకు మాత్రమే ఇచ్చారని మరికొందరు ఎమ్మెల్యేకు వివరించారు. ఫారెస్టు అధికారులు కక్షసాధింపు చర్యలు పాల్పడి పట్టాలు రాకుండా చేశారని మరికొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ దరఖాస్తు చేసుకునే సమయంలో తాను ఎమ్మెల్యేగా లేనని, మంత్రితో మాట్లాడి అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యేను చుట్టుముట్టిన గిరిజన రైతులు

క్లుప్తంగా

ఉరేసుకొని వలస కార్మికుడి బలవన్మరణం


సరోజ్ ఓర్సన్ మృతదేహం

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామ పరిధిలో గల దశమి రసాయన పరిశ్రమలో పనిచేస్తున్న వలస కార్మికుడు ఆదివారం రాత్రి పరిశ్రమ సమీపంలో చెట్టుకు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. చిట్యాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సరోజ్ ఓర్సన్(21) పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని దశమి రసాయన పరిశ్రమలో గత ఇరవై రోజుల నుంచి కార్మికుడుగా పనిచేస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి పరిశ్రమ ప్రహరీ సమీపంలోని చెట్టుకు సరోజ్ ఓర్సన్ ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కాగా సోమవారం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు ప్రేమ విఫలమై ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ రవి తెలిపారు.

ఉద్యోగానికి అర్హత సాధించలేనని ఆత్మహత్య


పర్నె కృష్ణారెడ్డి (ఫైల్)

రామన్నపేట: ఉద్యోగానికి అర్హత సాధించలేనేమోననే బెంగతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన పర్నె కృష్ణారెడ్డి (29) ట్రాన్స్‌కోలో జేఎల్ఎం ఉద్యోగానికి రాత పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. అయితే, ఫిజికల్ టెస్ట్ కోసం ప్రాక్టీసు చేస్తూనే.. అర్హత సాధిస్తానో లేదో అని దిగులు చెందసాగాడు. గత నెల 30వ తేదీన రాత్రి గ్రామం బయటకు వెళ్లిన కృష్ణారెడ్డి తాను గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నానని స్నేహితుడికి చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అతని కోసం వెతకగా వారి వ్యవసాయబావి వద్ద చెట్లపొదల్లో అపస్మారక స్థితిలో కనిపించాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. మృతుని తండ్రి శ్రీనివాస్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు.

బావిలో పడి మహిళ మృతి


కనకమ్మ (ఫైల్)

తుర్కపల్లి: బావిలో పడి మహిళ మృతిచెందిన ఘటన తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గంధమల్ల గ్రామానికి చెందిన ఆవుల శంకరయ్య, కనకమ్మ(43) దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం. పెద్ద కుమారుడు, కుమార్తె వివాహం జరిపించారు. కాగా సోమవారం వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన కనకమ్మ ప్రమాదవశాత్తు బావిలో పడిపోయింది. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి బావిలో నుంచి కనకమ్మను బయటకు తీయగా అప్పటికే ఆమె మృతిచెందింది. ఈ ఘటనకు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

నిందితురాలి అరెస్టు

సూర్యాపేట క్రైం: తనతో సహజీవనం చేస్తున్న వ్యక్తిని హత్య చేసిన మహిళను సోమవారం అరెస్టు చేసినట్లు సూర్యాపేట పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన గుంటోజు ఉపేంద్ర అలియాస్ ఉమా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన వెంకటేష్‌తో సహజీవనం చేస్తోంది. కాగా శుక్రవారం అర్ధరాత్రి వెంకటేష్‌ను ఉపేంద్ర చున్నీతో గొంతు నులిమి హత్య చేసి పరారయ్యింది. పరారీలో ఉన్న ఉపేంద్రను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

గేదెను కట్టేసిన తాడే యమపాశమైంది!

- బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి తాడు తగలడంతో కిందపడి దుర్మరణం
- మోత్కూరు మున్సిపాలిటీలో ఘటన


కృష్ణారెడ్డి మృతదేహం వద్ద విలపిస్తున్న తండ్రి రాజిరెడ్డి

మోత్కూరు: బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి గేదెను కట్టేసిన తాడు తగిలి కిందపడటంతో తలకు బలమైన గాయమై మృతిచెందాడు. ఈ ఘటన మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగూడూరు మండలం డి.రేపాక గ్రామానికి చెందిన సంగు కృష్ణారెడ్డి (38) అలియాస్ రాజు పని నిమిత్తం గుండాల మండలంలోని సుద్దాల గ్రామానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్నాడు. మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో పురుగుల శంకరయ్య అనే వ్యక్తి తన గేదెను రోడ్డు పక్కన పొలంలో ఇనుప స్తంభానికి పెద్ద తాడుతో కట్టేశాడు. కృష్ణారెడ్డి ఆ రోడ్డు గుండా వెళ్తున్న సమయంలో గేదె అకస్మాత్తుగా పొలంలో నుంచి రోడ్డు అవతలి వైపునకు వెళ్లడంతో గేదెను కట్టేసిన తాడు కృష్ణారెడ్డి బైక్‌కు తగిలి వెనుక వైపు పడిపోయాడు. దీంతో ఆయన తలకు బలమైన దెబ్బ తగిలి రక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి తండ్రి రాజిరెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని తన ఏకైక కుమారుడి మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించాడు. మృతుడికి భార్య అనిత, కుమారుడు, కూతురు ఉన్నారు. కృష్ణారెడ్డి గ్రామంలో ఉంటూ తండ్రితో పాటు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడి తండ్రి రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. యువకుడి దుర్మరణం


వినోద్ (ఫైల్)


బోల్తా పడిన ట్రాక్టర్

మేళ్లచెరువు: ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతిచెందిన ఘటన మేళ్లచెరువు మండలం హేమ్లాతండా గ్రామపంచాయతీ పరిధిలోని సాధుతండా వద్ద సోమవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మంఠంపల్లి మండలం కృష్ణతండాకు చెందిన మూడావత్ వినోద్ (20) తన తల్లితో కలిసి మూడురోజుల క్రితం మేళ్లచెరువు మండలం సాధుతండాకు వచ్చాడు. సాధుతండాలో తన అమ్మమ్మ తన తల్లికి ఇచ్చిన భూమిని లెవల్ చేపించే పనులు చేయిస్తున్నారు. కాగా సోమవారం ఉదయం 9గంటల సమయంలో వినోద్ తన మేనమామకు చెందిన ట్రాక్టర్ తీసుకొని పొలం వద్దకు వెళ్తుండగా మార్గమధ్యలో పొలం గట్టు ఎక్కి దిగుతుండగా ఒక్కసారిగా బోల్తా పడింది. ఆ సమయంలో వినోద్ ట్రాక్టర్ ఇంజన్ కింద పడిపోవడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న వినోద్ కుటుంబ సభ్యులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వగ్రామం కృష్ణతండాకు తరలించారు. కాగా ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ సురేష్‌యాదవ్ తెలిపారు.

అదుపుతప్పి బైక్ పైనుంచి పడి వ్యక్తి మృతి


వెంకటనర్సు మృతదేహం

మిర్యాలగూడ: బైక్‌పై వెళ్తూ అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు, దామరచర్ల ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన తోట వెంకటనర్సు(49) గత 15 ఏళ్లుగా దామరచర్ల మండల కేంద్రంలో నివాసముంటూ ఆయా గ్రామాల్లో పలు రకాల వస్తువులను వాయిదా పద్ధతిలో అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం వస్తువులను అమ్మేందుకుగాను వెంకటనర్సు తన బైక్‌పై మిర్యాలగూడకు వెళ్లి తిరిగి వస్తుండగా.. దామరచర్ల మండల కేంద్రానికి చేరుకోగానే బైక్ పైనుంచి అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో వెంకటనర్సు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వెంకటనర్సు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు అనుదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు..

వలిగొండ: ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతిచెందిన ఘటన వలిగొండ మండలంలోని గొల్లెపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లెపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొమ్మగాని స్వామి(52) రోజుమాదిరిగా సోమవారం కూడా గ్రామ శివారులో కల్లు తీయడానికి తాటిచెట్టు ఎక్కగా.. మోకు జారి చెట్టు పైనుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.

రైతుపై చేయి చేసుకున్న ఎస్ఐ

- చర్యలు తీసుకోవాలని బాధితుడి డిమాండ్

మోత్కూరు: భూ తగాదాలో ఇతరులు ఇచ్చిన ఫిర్యాదుతో మోత్కూరు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి తనను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కొట్టాడని మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన రైతు నీలకంటి మత్స్యగిరి ఆరోపించాడు. సోమవారం బాధితుడు విలేకరులతో మాట్లాడుతూ.. ముశిపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 44(ఈ)లో తన తాతముత్తాతల నుంచి సంక్రమించిన 29 గుంటల భూమిని దున్నుతుండగా, ఇతరుల భూమిని నీవు ఎందుకు దున్నుతున్నావని సోమవారం ఉదయం ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బెదిరించాడని అన్నాడు. అంతేకాకుండా తన దగ్గర ఉన్న సెల్‌ఫోన్, భూమి పట్టాదారు పాసు పుస్తకాన్ని ఎస్ఐ లాక్కోని కొట్టాడని పేర్కొన్నాడు. తనపై చేయి చేసుకున్న ఎస్ఐపై ఉన్నతాధికారులు విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశాడు. ఈ ఘటనపై ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డిని వివరణ కోరగా.. ముశిపల్లి గ్రామానికే చెందిన భీమిడి రవీందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నోటీసులు ఇవ్వడానికి మాత్రమే మత్స్యగిరిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించానని, అంతేగానీ అతడిని కొట్టలేదని ఎస్ఐ పేర్కొన్నారు.

భార్య అందంగా లేదని భర్త వేధింపులు

- వేరొకరితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న భర్త
- న్యాయం చేయాలని ఇద్దరు పిల్లలతో కలిసి ఒంటిపై కిరోసిన్ పోసుకొని భార్య ఆత్మహత్యాయత్నం


ఇద్దరు పిల్లలతో కలిసి రోడ్డుపై బైఠాయించిన మహిళ

మోటకొండూర్: భార్య అందంగా లేదని భర్త వేధింపులకు గురిచేస్తూ.. వేరొకరితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుండడంతో ఇద్దరు పిల్లలతో సహా ఒంటిపై కిరోసిన్ పోసుకొని భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పన్నీరు రాజేష్‌కు ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన పూజతో 7సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. వీరికి కుమార్తెలు యక్షశ్రీ, హారిక సంతానం. కుల వృత్తిలో భాగంగా వీరు రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులో బొమ్మలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆమనగల్లులో రాజేష్‌కు భర్త చనిపోయిన మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో రాజేష్ గత కొంత కాలంగా 'నువ్వు అందంగా లేవని.. విడాకులు ఇస్తానంటూ' భార్య పూజను వేధింపులకు గురిచేస్తున్నాడు. వేధింపులు తట్టుకోలేక పూజ ముత్తిరెడ్డిగూడెంలో ఉంటున్న అత్తమామల వద్దకు వచ్చి ఉంటుంది. వారు సైతం తమ వద్ద ఉండొద్దంటూ వేధిస్తుండడంతో సోమవారం సాయంత్రం ముత్తిరెడ్డిగూడెం రోడ్డుపై బైఠాయించి పిల్లలు, తనపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికులు గమనించి ఆమెను నిలువరించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. న్యాయం చేయాలని బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది.

మూడు నెలలుగా మృత్యువుతో పోరాడి..

- రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్సపొందుతూ యువకుడు మృతి


రాకేశ్ (ఫైల్)

శాలిగౌరారం: రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన యువకుడు మూడు నెలలుగా ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి ప్రాణాలు విడిచాడు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శాలిగౌరారం మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన మాద భద్రయ్య, భిక్షమమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం. చిన్న కుమారుడు మాద రాకేశ్(23) ఇంటర్ పూర్తిచేసి హైదరాబాద్‌లోని ఓ కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. మార్చి 22న ఉగాది పండుగ కోసం హైదరాబాద్ నుంచి బైక్‌పై స్వగ్రామానికి వస్తుండగా శాలిగౌరారం పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోగానే తిరుమలరాయునిగూడేనికి చెందిన పడాల భరత్ మరో ఇద్దరితో కలిసి బైక్‌పై శాలిగౌరారం మండల కేంద్రం నుంచి తిరుమలరాయునిగూడేఇకి అతివేగంగా వెళ్తూ ఎదురుగా వస్తున్న రాకేశ్ బైక్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రాకేశ్ తలకు తీవ్రగాయాలు కాగా భరత్‌కు కూడా గాయాలయ్యాయి. వీరిని నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నల్లగొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ కొద్దిరోజులు చికిత్స పొందిన పడాల భరత్ ఆరోగ్యం నిలకడగా మారడంతో ఇంటికి వెళ్లిపోయాడు. కానీ మాద రాకేశ్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగానే ఉండటంతో నెలరోజుల పాటు అక్కడే చికిత్స పొందాడు. అయినప్పటికీ ఆరోగ్య పరిస్థితిలో మార్పు కనిపించకపోవడంతో హైదారాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ నెల క్రితం కోమాలోకి వెళ్లిన రాకేశ్ ఆదివారం మృతిచెందాడు.

రూ.25 లక్షలు ఖర్చుచేసినా దక్కని ప్రాణం..

సోమవారం సాయంత్రం అడ్లూరులో రాకేశ్ అంత్యక్రియలు జరిగాయి. అప్పు చేసి రూ.25 లక్షలు ఖర్చుచేసినా కొడుకు ప్రాణాలు దక్కకపోవడంతో రాకేశ్ తల్లిదండ్రులు విలపించిన తీరు గ్రామస్తులను కలిచివేసింది.

బైక్‌పై వెళ్తూ డివైడర్‌ను ఢీకొని ఒకరి మృతి

సూర్యాపేట రూరల్: బైక్‌పై వెళ్తూ డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన సూర్యాపేట పట్టణ పరిధిలోని పిల్లలమర్రి గ్రామ స్టేజీ వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కూసుమంచికి చెందిన కుక్కంటి గోపాలక్రిష్ణ(30) హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం కూసుమంచి నుంచి హైదరాబాద్‌కు తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బండిపై వెళ్తుండగా మార్గమధ్యలో పిల్లలమర్రి గ్రామ స్టేజీ వద్ద రోడ్డు మధ్యన డివైడర్‌కు ఢీకొట్టాడు. దీంతో గోపాలక్రిష్ణ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి కుక్కంటి రామ్మోహన్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.

ఆంజనేయస్వామి విగ్రహం ధ్వంసం


విగ్రహాన్ని చెట్లల్లో పడవేసిన దుండగులు

చౌటుప్పల్: మండలంలోని దండుమల్కాపురంలో గల శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలోని విగ్రహాన్ని ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయం వద్దకు చేరుకుని సీసీ కెమెరాలు ఉంటాయేమోనన్న అనుమానంతో ప్రవేశ ద్వారం వద్ద ఉన్న విద్యుత్ బోర్డును పగులగొట్టారు. అనంతరం గర్భగుడి గేటు తాళాన్ని పగులగొట్టి లోనికి వెళ్లి పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహాన్ని బయటకు తీసుకొచ్చి రెండు ముక్కలుగా విరగ్గొట్టారు. అనంతరం ఆలయానికి దూరంగా విగ్రహాన్ని తీసుకెళ్లి చెట్ల పొదల్లో పడేశారు. హుండీని సైతం తీసుకెళ్లి బయట పడేశారు. గర్భగుడి ముందు రాతితో చేసిన ఒంటి విగ్రహం తలను సైతం విరగొట్టారు. ఆలయ సమీపంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ యూనిట్‌లో పనిచేసే కార్మికులు సోమవారం ఉదయం డ్యూటీకి వెళ్లే సమయంలో విగ్రహం ధ్వంసమైనట్లు గుర్తించి గ్రామస్తులకు సమాచారమిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆలయం వద్దకు చేరుకొని పరిసరాలను పరిశీలించారు. విగ్రహం కింది భాగంలో బంగారం ఉందోమోనని దుండగులు విగ్రహాన్ని ధ్వంసం చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ దేవేందర్ తెలిపారు.

ఎన్నికల్లో లబ్ధి కోసమే పోడు పట్టాల పంపిణీ

- మాజీ మంత్రి రవీంద్రనాయక్


మాట్లాడుతున్న రవీంద్రనాయక్

భువనగిరి: రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ పోడు పట్టాల పంపిణీ చేపట్టారని మాజీ మంత్రి రవీంద్రనాయక్ విమర్శించారు. హుజూరాబాద్ ఎన్నికలు వచ్చినప్పుడు దళిత బంధు, మునుగోడు ఎన్నిక వచ్చినప్పుడు గిరిజన బంధు పేరుతో పథకాలు ప్రారంభించి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రయత్నించారని అన్నారు. ఆయన సోమవారం భువనగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ రూ.30 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి తీసుకుపోయాడని, అవినీతికి పాల్పడుతున్న కేసీఆర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో తండాలు, గ్రామీణ ప్రాంతాలలోని 5వేల పాఠశాలలను ప్రభుత్వం పునఃప్రారంభించలేదన్నారు. విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే అనే విధంగా కుట్రతో కేసీఆర్ ప్రచారం చేస్తున్నారని, దానిని తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్ రత్నపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమైనట్లు సోమవారం పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తంగడపల్లికి చెందిన సంపంగి బుజ్జయ్య(55) స్థానికంగా కూలీ పనులు చేస్తుంటాడు. ఆదివారం ఉదయం కూలీ పనికి వెళ్లి సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అతడి కుమారుడు వెంకటేశం సోమవారం చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ దేవేందర్ తెలిపారు.

అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా బుద్ధవనం

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్


వజ్రసార గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న గెల్లు శ్రీనివాస్, మల్లెపల్లి లక్ష్మయ్య తదితరులు

నాగార్జునసాగర్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ(టీఎస్‌టీడీసీ) చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో సోమవారం నిర్వహించిన ఆషాఢ పూర్ణిమ ధర్మచక్ర దినోత్సవ సభకు ఆయన హాజరై మాట్లాడారు. మానవులు ఆదర్శవంతమైన జీవితం గడపాలంటే బుద్ధుడి బోధనలను ఆచరించాలన్నారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ.. తెలంగాణలో బౌద్ధ పర్యాటకానికి బుద్ధవనం ప్రధాన కేంద్రమని, రాబోయే రోజుల్లో అధిక సంఖ్యలో అంతర్జాతీయ పర్యాటకులను బుద్ధవనం ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. పర్యాటకశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా మాట్లాడుతూ.. బుద్ధవనంలో మరిన్ని ప్రపంచస్థాయి సౌకర్యాలను కల్పించి దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దబోతున్నామన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య సీహెచ్. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. బుద్ధవనంలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ పీజీ సెంటర్ నెలకొల్పడానికి ప్రతిపాదనను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నల్లగొండ జిల్లాలోని బౌద్ధ స్థావరాలను నాగార్జునసాగర్‌కు కలుపుతూ ఒక పర్యాటక వలయాన్ని అభివృద్ధి చేయాలని గెల్లు శ్రీనివాసయాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బౌద్ధ విషయ నిపుణుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ధర్మచక్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పుణెకు చెందిన బోధిసత్వ టీవీ చానల్ వ్యవస్థాపకుడు సాగర్‌భగవాన్ కాంబ్లేను సందీప్‌కుమార్ సుల్తానియా తదితరులు సత్కరించారు. ఆచార్య ఉపేందర్‌రావు రచించిన 'వజ్రసార' గ్రంథాన్ని గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఢిల్లీలోని లేడీ శ్రీరాం కాలేజీ ప్రొఫెసర్ మాయా జోషి, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ సి. ఉపేందర్‌రావు, తెలంగాణ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు ఆయాచిత శ్రీధర్, బుద్ధవనం ఓఎస్‌డీ కె. సుధన్‌రెడ్డి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ విద్యార్థులు, బౌద్ధ మతాభిమానులు పాల్గొన్నారు.

పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి

బుద్ధవనంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య సీహెచ్. గోపాల్‌రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సుమారు 100 కిలోమీటర్ల దూరంలో పీజీ కాలేజీలు ఉండటంతో ఈ ప్రాంత విద్యార్థులు డిగ్రీతోనే చదువును ఆపేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. బుద్ధవనంలో పీజీ సెంటర్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత విద్యార్థులంతా ఉన్నత విద్యావంతులవుతారని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు పిల్లి అభినయ్‌యాదవ్, ఎండీ. షోయబ్, పలువురు విద్యార్థులు ఉన్నారు.

పచ్చిరొట్ట ఎరువులతో నేలకు సారం

- పెద్దవూర మండల వ్యవసాయాధికారి సందీప్


పెద్దవూరలో సాగవుతున్న పచ్చిరొట్ట

పాడి పంట

పెద్దవూర: ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించినప్పటికీ పంటల సాగులో అధికంగా వినియోగించే రసాయనాల ద్వారా అనేక అనర్థాలు సంభవిస్తున్నాయి. నేల భౌతిక లక్షణాలు దెబ్బతిని నీటిని నిల్వ చేసే సామర్థ్యాన్ని క్రమంగా కోల్పోతున్నాయి. సూక్ష్మపోషక లోపాలు తరచూ కనపడుతున్నాయి. పంట ఉత్పాదక తగ్గి, ఖర్చు పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో నేల సహజత్వాన్ని కాపాడేందుకు పచ్చిరొట్ట ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని మండల వ్యవసాయ అధికారి కె. సందీప్ తెలిపారు. పచ్చిరొట్ట ఎరువుల సాగులో పాటించాల్సిన సలహాలు, మెలకువలు ఆయన మాటల్లోనే..

- తేలికగా చివికిపోయే స్వభావం కలిగి, నేలకు సత్తువను చేకూర్చే పంటలు లేదా అటువంటి లక్షణాలు గల పంటల ఆకులను పచ్చిరొట్ట ఎరువులు అంటారు.
- పచ్చిరొట్ట పైరును పొలంలో చల్లి అవి పెరిగాక అదే పొలంలో కలియదున్ని పంట వేసుకోవాలి. ఉదా: జీలుగ, జనుము, పిల్లిపెసర, అలసంద, ఉలువ, పెసర
- పచ్చిరొట్ట ఆకులను బయట నుంచి సేకరించి పొలంలో కలియదున్ని కుళ్లనిచ్చి తర్వాత పంట వేసుకోవచ్చు. ఉదా: గ్లిరిసీడియా, జిల్లేడి, గానుగ, నేల తంగేడు.
- పొలం గట్ల వెంట, బావుల దగ్గర గ్లిరిసీడియా చెట్ల నాటితే ఒక్కో చెట్టు ఏటా రెండుసార్లు (జూలై, డిసెంబర్ నెలల్లో) 100–125 కిలోల పచ్చిరొట్టను ఇస్తుంది.
- ఎకరానికి జీలుగ 12కిలోలు, జనుము 16కిలోలు, పిల్లిపెసర 8కిలోలు, అలసంద 10కిలోలు విత్తనాలు వేసుకోవాలి.

విత్తే సమయం, జాగ్రత్తలు

పచ్చిరొట్ట పైర్లను తొలకరి వర్షాలు మొదలైనప్పుడు నాటుకోవచ్చు. పచ్చిరొట్ట దిగుబడి, నత్రజని స్థిరీకరణ, పైరు దశ మీద ఆధారపడి ఉంటుంది. సాధారణ దిగుబడి రావడానికి 45 రోజుల సమయం పడుతుంది. పూత దశలో రోటావేటర్ లేదా పవర్ టిల్లర్ సహాయంతో కలియదున్నడం వలన భూమికి అత్యధిక సత్తువను చేకూర్చుతుంది. నత్రజని వృథాగా పోకుండా ఉండటానికి కనీసం 15 నుంచి 22 సెం.మీ. లోతులో కలియదున్నాలి. మురుగునీరు పోయే సౌకర్యం లేని వరి పొలాల్లో పచ్చిరొట్ట కుళ్లుతున్నప్పుడు మధ్యలో తయారయ్యే కొన్ని వాయువులు అప్పుడే నాటిన వరి మొక్కలకు హాని కలిగిస్తాయి. కాబట్టి కలియదున్నిన రెండు వారాల తర్వాత మాత్రమే నాట్లు వేసుకోవాలి.

ప్రయోజనాలు..

- పచ్చిరొట్ట పైర్లు నేలలో కుళ్లేటప్పుడు జరిగే రసాయన ప్రక్రియల వలన భూమిలోని పోషక పదార్థాలు మొక్కలకు సులభంగా లభ్యమవుతాయి.
- వీటి సాగు వలన నేల భౌతిక లక్షణాలు వృద్ధి చెందటమే కాకుండా నత్రజని ఎరువుల వాడకాన్ని 25–30 శాతం తగ్గించవచ్చు.
- నేల నీటి సామర్థ్యం వృద్ధి చెందటంతో పాటు నేల కోతను అరికడుతుంది.

పచ్చిరొట్ట పంటలు - లక్షణాలు

త్వరగా ఎదిగి ఎక్కువ ఆకులు, పచ్చికాండం ఇవ్వగలిగే సామర్థ్యం, మొక్క భాగాలు మృదువుగా, పెళుసుగా, రసపూరితంగా ఉండి త్వరగా కుళ్లిపోయే స్వభావం కలిగి ఉండాలి. అన్ని రకాల నేలలు, వాతావరణ పరిస్థితులు, నీటి ఎద్దడిని తట్టుకునే సామర్థ్యం కలిగి, పప్పు జాతికి చెందిన మొక్కలై ఉండాలి.

- పచ్చిరొట్ట ఎరువులు సేంద్రీయ ఎరువులు. నీటి ద్వారా నేలలో మేలు చేసే సూక్ష్మజీవులు వృద్ధి చెంది మొక్కలకు రోగనిరోధక శక్తిని పెంచటంతో నేల ద్వారా సంక్రమించే తెగుళ్లను అరికడుతుంది.
- భూమి గుల్లబారి పంట మొక్కల వేర్లకు అవసరమయ్యే గాలి, నీరు పుష్కలంగా అందుతాయి.
- దీర్ఘకాలిక పంటల్లో, పండ్ల తోటల్లో పచ్చిరొట్ట పంటను సాగుచేసి పూత దశలో కలిదున్నడం వలన నేల సారవంతమవుతుంది.
- చౌడు సమస్యను తొలగించటంతో పాటు భూసార పరిరక్షణకు తోడ్పడతాయి.
- ముఖ్యంగా వరిసాగు చేసే ప్రాంతాలలో వరి పంట ముందు పచ్చిరొట్ట పైర్లను సాగు చేయడం వలన బియ్యంలో విటమిన్లు, మాంసకృత్తుల శాతం పెరిగినట్లు పరిశోధనా ఫలితాలలో వెల్లడయ్యింది. దిగుబడి కూడా 15–20 శాతం పెరుగుతుందని రుజువైంది.

క్లుప్తంగా

నేడు సర్వసభ్య సమావేశం

రామన్నపేట : మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమయానికి హాజరుకావాలని కోరారు.

కంప్యూటర్ల బహూకరణ

చౌటుప్పల్ : మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు పీపుల్స్ ఫర్ ఇండియా సంస్థ ఉపాధ్యక్షుడు గరేపల్లి అరవింద్ సోమవారం కంప్యూటర్‌ను బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చౌట వేణుగోపాల్, ఎంపీటీసీ తడక పారిజాతమోహన్, ప్రధానోపాధ్యాయుడు రవీంద్రాచారి, ఉపాధ్యాయులు పురుషోత్తంరాజు, అశ్విన్‌కుమార్, జోషి, గౌస్‌పాష, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నర్సింహ రావు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు పీఎఫ్ఐ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కంప్యూటర్ బహూకరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి అరవింద్, రవి, సూరజ్ పాల్గొన్నారు.

ఎన్నారం ఉన్నత పాఠశాలకు టీవీ..

రామన్నపేట : మండలంలోని ఎన్నారం ఉన్నత పాఠశాలకు నల్లగొండ ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం టీవీని బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేశం , దాతలు వెలగపూడి హరిబాబు, విష్ణు, రమేష్, ప్రభాకర్ రావు, వెంకట్‌రావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మోటకొండూర్: మండల కేంద్రంలో సోమవారం కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడిగా బాల్ద సిద్దులు, ఉపాధ్యక్షుడిగా భూమండ్ల అశోక్, దడిగ సిద్దులు, ప్రధాన కార్యదర్శిగా బాల్ద వెంకటేష్, కోశాధికారిగా బుగ్గ సత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా బచ్చ శ్రీశైలం, బుగ్గ సిద్దులు, బాలరాజు, నారి శ్రీశైలం, పరుశరాములు ఎన్నికయ్యారు.

కొరటికల్ పాల సంఘం కార్యవర్గం..

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్‌లో పాల సంఘం ఎన్నికలను సోమవారం నిర్వహించారు. చైర్మన్‌గా శ్రీరాముల భావణాఋషి, డైరెక్టర్లుగా పెద్దిరెడ్డి సుధాలక్ష్మి, చిన యాదయ్య, ఎల్లారెడ్డి, కొమురెడ్డి మంగారెడ్డి, మల్లయ్య, కైలాసం, ముత్యాలు, ఎల్లమ్మ, శంకరయ్య ఎన్నికయ్యారు.

ప్రైవేటు పాఠశాలల తనిఖీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ హైస్కూల్, అక్షర కాన్సెప్ట్ హైస్కూల్‌లను మండల విద్యాధికారి శ్రీధర్ సోమవారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు రాజిరెడ్డి, తానయ్య, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, వెంకటేశ్వర్లు, సీఆర్‌పీ జి.వెంకటేశం పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

తుర్కపల్లి : మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జైభీమ్ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మందాల స్వామి సోమవారం నోట్ బుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వీణ, ఉప సర్పంచ్ లక్ష్మి, సంస్థ ఉపాధ్యక్షులు బిక్షపతి, దేవదానం, సాయి, గోపి, ఆంజనేయులు, మల్లయ్య, సుమలత, మాధవపురం, కృష్ణ, బంటు శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నంటి నరేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, వీరమళ్ల కార్తిక్‌గౌడ్, అశోక్, దూసరి వెంకటేశం, ప్రభాకర్, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని మాదవరెడ్డి చౌరస్తా నుంచి జగత్‌పల్లి వరకు రూ.1.10 కోట్ల నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డితో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్‌చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఏఈ వెంకటేశం, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, కుడికాల బలరాం, కోట మల్లారెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశ్, గునిగంటి మల్లేశ్, రావుల శ్రీను, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, సీత శ్రవన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

చౌటుప్పల్ : చౌటుప్పల్, చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సోమవారం హైదరాబాద్‌లోని మున్సిపల్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో పబ్లిక్ అండ్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనులపై సమీక్షించారు. చండూరులో రూ.40కోట్లు, చౌటుప్పల్‌లో రూ.45కోట్లతో జరుగుతున్న పనులపై చర్చించారు.

అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

యాదగిరిగుట్ట రూరల్: అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని హిందూ మజ్దూర్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సయ్య అన్నారు. పట్టణంలో హిందూ మజ్దూర్ సభ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

భువనగిరి : భువనగిరి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా సోమవారం పలు ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయాలలో భక్తులుప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ శివారులోని రాగసాయి నగర్‌లోని శ్రీ పంచముఖ అంజనేయ స్వామి శ్రీ దత్త షర్డిసాయి మందిరంలో అభిషేకాలు, పుష్పార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనాథ్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ బాలచంద్రుడు, శ్రీనివాస్‌రావు, సీడబ్ల్యూసీ చైర్మన్ బండారు జయశ్రీ, డాక్టర్ నవీన్, నాగేంద్ర పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

రమణేశ్వరంలో..

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలోని శివశక్తి షిర్డి సాయి అనుగ్రహ మహాపీఠంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధగురు రమణానంద మహర్షి గోవులకు పూజ చేసి అనంతరం గురువుకు ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం బొల్లెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

యాదగిరిగుట్ట రూరల్: పట్టణంలోని పలు ఆలయాల్లో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిబాబ ఆలయంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు.

మోటకొండూర్: మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం, రాజాపేట, బసంతపురం, నెమిల తదితర గ్రామాల్లోని ఆలయాల్లో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

గుండాల : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిందం వరలక్ష్మి, ఎంపీటీసీ సుశీల, జె.కృష్ణయ్య, ఎస్.రామచంద్రయ్య, ఎస్.సిద్దారెడ్డి, ప్రకాష్, శ్యాం



భూదాన్‌పోచంపల్లి సాయిబృందావనంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆత్మకూరు(ఎం) : సాయిబాబా దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



యాదగిరిగుట్ట రూరల్ : సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న బీర్ల అయిలయ్య



మోత్కూరు : సాయి బాబా ఆలయంలో భక్తుల రద్దీ

శెట్టి శ్రీనివాస్, రాంరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూజారి చంద్రశేఖర శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీగల అలివేలు–నరేందర్‌రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామలింగేశ్వర నాట్య కళా మండలి ఆధ్వర్యంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటకాన్ని నేర్పిస్తున్న గురువు శ్రీవెంకటరమణను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ సర్పంచ్‌లు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, బీసు ధనలక్ష్మి, గుండెగాని ఐలయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖిలోని సాయిబృందావనంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వశాంతి సాయిసమాజ్ ప్రచార్‌ట్రస్ట్ అధ్యక్షుడు ఘంటా నారాయణస్వామిజీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని దుబ్బల గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాయి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మహేందర్, సోమయ్య, గుజ్జ వెంకటరమణ, మధు పాల్గొన్నారు.

శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో..

మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గుజ్జ నరేష్, అశ్విని దంపతులు గురు పౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామచంద్రు గౌడ్, బయ్యని రాజు, అంజయ్య రవి, నర్సయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి దేవాలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రత పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గోశిక నర్సింహ, వెంకటలక్ష్మి, సోముల రఘునాథ్, లత, రుద్ర యాదగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

భువనగిరి : జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదీ రాందేవ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారన్నారు. ఇప్పటికైన భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఎమ్మెల్యే, మంత్రి, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బట్టు రాంచంద్రయ్య,



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, నాయకులు

తుమ్మెటి మహేష్, సంతోష్‌కుమార్, బాలాజీ నాయక్, దత్తునాయక్, సాయి, అరుణ్, మల్లికార్జున్, మానస, ఝాన్సీ, స్వప్న, రమాదేవి, రోజా తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

వలిగొండ : నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ లేకపోవడంతో ఆయన కుర్చీకి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో టై, బెల్ట్ , బ్యాడ్జి, పుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫామ్‌లు అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నారన్నారు. అధిక ఫీజులు వసూల్ చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అధికారులు వెంటనే స్పందించి వ్యాపారం



ఎంఈఓ కుర్చీకి వినతి పత్రం అందజేసి నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మహేష్, మహేష్ , గణేష్ , భాను ప్రసాద్, ఝావిద్, లోకేష్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం బియ్యంలో తుట్టెలు!



తుట్టెలు కట్టిన బియ్యం

ఆత్మకూరు(ఎం) : మండలంలోని సర్వేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు వండి పెట్టే బియ్యంలో తుట్టెలు బయటపడ్డాయి. సోమవారం గ్రామ సర్పంచ్ సుంకిశాల ఎల్లయ్య, ఉప సర్పంచ్ వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్ స్వామి ప్రాథమిక పాఠశాల పరిశీలనకు వెళ్లారు. అనంతరం పాఠశాల అవరణలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. రికార్డులతో పాటు వంట సరుకులను పరిశీలించారు. కాగా బియ్యంలో తెల్ల పురుగులతో కూడిన తుట్టెలు కనిపించడంతో బియ్యం మొత్తం కింద పోసి చూశారు. పెద్ద ఎత్తున తుట్టెలు ఉండడంతో అంగన్‌వాడీ కేంద్రం టీచర్‌ను, ఆయాను నిలదీశారు. ఈ విషయాన్ని ఐసీడీఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సూపర్‌వైజర్ జ్యోతి సాయంత్రం అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి బియ్యాన్ని పరిశీలించారు. ఏప్రిల్ నెలకు సంబంధించిన బియ్యం అని, కడిగి వండుతున్నామని సమాధానం ఇవ్వడం గమనార్హం.

బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలవాలి

భూదాన్‌పోచంపల్లి : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పెద్దగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ, గౌడసంఘం భవనం, జిబ్లక్‌పల్లి, వంకమామిడి గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రం భవనం, ధర్మారెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకోవాలని అన్నారు . కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, సర్పంచ్‌ల, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, సర్పంచులు మన్నె పద్మారెడ్డి, చిన్న లచ్చిలింగస్వామి, బొడిగె శంకరయ్య, రావుల శ్రీదేవి శేఖర్‌రెడ్డి, ఆర్ల లింగస్వామి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, బందారపు లక్ష్మణ్, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, పక్కీరు సుధాకర్‌రెడ్డి, ఎండీ మక్బూల్, సుర్వి శివ, ఎంపీడీఓ బాలశంకర్, ఎంపీఓ మాజిద్, ఏఈ వెంకటేశం , వైద్యాధికారి యాదగిరి, కాసుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

సీసీరోడ్డు పనుల పరిశీలన

భువనగిరి : పట్టణంలోని సమ్మద్‌చౌరస్తా నుంచి జంఖానగూడెం చౌరస్తా వరకు, రాంనగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. అంతకు ముందు మండలంలోని తుక్కాపురం గ్రామంలో జరుగుతున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు జనగాం పాండు, సర్పంచ్ పద్మ పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

చౌటుప్పల్ : రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. మేరా బూత్ సబ్సే మజ్బూత్ ముగింపులో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్, మండల విస్తారఖ్‌లు చైతన్య, చంద్రశేఖర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు దాసోజు భిక్షమాచారి, పాలకూర్ల జంగయ్య, గుజ్జుల సురేందర్‌రెడ్డి, గోశిక పురుషోత్తం, నీరజ, ఎర్రగోని శ్రీధర్, బాతరాజు లింగస్వామి, ఎర్రగోని సత్యనారాయణ, బాతరాజు గణేష్ పాల్గొన్నారు.

ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 1, 2వ వార్డుల్లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, విస్తారక్ బోనం రాంరెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్ బయ్యని రాజు, సజ్జనం మనోహర్, పోచం సోమయ్య, బిరుదు శ్రీను, యాకేష్, నర్సింగ్, మహేష్, శివకుమార్ రెడ్డి, జినుకల మల్లయ్య పాల్గొన్నారు.



రామన్నపేట : కేంద్ర పథకాలను ప్రజలకు వివరిస్తున్న బీజేపీ పరిశీలకురాలు మైత్రీగౌడ్

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తుర్కపల్లి : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సోమవారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, కర్రె రాజ్ కుమార్ గౌడ్, ఆకుల రమేష్, సైదులు, మేకల శ్రీనివాస్ భరద్వాజ్, సత్యనారాయణ, మహేష్, భిక్షపతి, వినోద్, పాండు, చాంద్ పాష, మల్లేష్, వేణు పాల్గొన్నారు.

కేసీఆర్ చెప్పే మాయ మాటలు నమ్మొద్దు

రామన్నపేట : ప్రజలు కేసీఆర్ మాయ మాటలు నమ్మొద్దని బీజేపీ పరిశీలకురాలు మైత్రిగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు జనంపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల శివక్రిష్ణగౌడ్, గర్దాసు సురేష్, శానగొండ మల్లికార్జున్, యాదాసు లక్ష్మన్, వనం అంజయ్య, అక్కెనపల్లి సైదులు, దుర్గయ్య, బాసాని సందీప్, రాపోలు నరేష్, శ్రీను, వెంకటేష్, నవీన్, అజయ్, విశ్వనాథం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



కోర్టు ఆవరణను పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

భువనగిరి : న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని జిల్లా కోర్టును సోమవారం ఆయన సందర్శించారు. అనంతరం బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య వర్షాకాలంలో వరద నీరును కోర్టు ఆవరణలో కి రావడం వల్ల న్యాయవాదులు, కక్షిదారులు ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా కోర్టు భవనం కురుస్తున్నట్లు మంత్రికి తెలిపారు. అదనపు కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఆయన వెంటన ప్రభుత్వ విప్ సునీతామహేందర్ , జెడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

వలిగొండ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వర్కటపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, బీటీ, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పల్లెలను పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ పల్లెలను పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం గ్రామంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్,జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ, ఎంపీడీఓ గీతారెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, మీసాల శేఖర్, హనీఫ్ అహ్మద్, మీసాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే కాలువ పనుల్లో జాప్యం : ఎమ్మెల్యే

రామన్నపేట : కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ధర్మారెడ్డిపల్లి కాలువ ఆధునీకరణ పనుల్లో జాప్యం జరుగుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. సోమవారం ఐబీ అధికారులు, నాయకులతో కలిసి పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువలకు సంబంధించిన పెండింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పనులను సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించి, బిల్లులు ఇవ్వక పోవడంతో పనుల్లో జాప్యం జరుగుతుందన్నారు. ఆయనవెంట డీఈ క్రిష్ణారెడ్డి, ఎంపీపీ నూదిని నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, మార్కెట్‌వైస్‌చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, ఎఈ చంద్రశేఖర్, నాయకులు ఎండీ ఆమేర్, బండ శ్రీనివాస్‌రెడ్డి, కూనూరు ముత్తయ్య, ఎడ్ల సురేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేష్, పర్నె మాధవరెడ్డి, ధర్నె భాస్కర్, ఇనాయతుల్లాబేగ్, నకిరేకంటి ఎల్లయ్య, ఈసం ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

సమాజహితం కోసం రచనలు చేయాలి

మోత్కూరు : కవులు, కళాకారులు సమాజ హితం కోసం రచనలు చేయాలని ప్రముఖ కవి సి.వి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం మోత్కూరులోని సంతోష్ డిగ్రీ కళాశాలలో ప్రజా భారతి ఆధ్వర్యంలో వెన్నెల పందిరి కార్యక్రమాన్ని దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, ప్రజా భారతి ప్రధాన కార్యదర్శి గుమ్మడెల్లి వెంకన్న, కోశాధికారి వెంకటేశ్వర్లు, సంస్థ ప్రతినిధులు మర్రి జయశ్రీ, వారాల యాదగిరి, బయ్యని వెంకటేశ్వర్లు, ఎస్.సుజాత, సజ్జనం మనోహర్, బోళ్ల హన్మంతు పాల్గొన్నారు.

చకిలం శ్రీనివాసరావుకు నివాళి

భువనగిరిటౌన్ : మాజీ పార్లమెంట్ సభ్యుడు చకిలం శ్రీనివాసరావు వర్ధంతిని సోమవారం స్థానిక ప్రిన్స్ కార్నర్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోచంపల్లి రమణరావు, ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, పాదరాజు ఉమాశంకర్ రావు , ఆకారం రమేష్, చందుపట్ల రామోహన్‌రావు, దానం రామేశ్వర్‌రావు, సురేష్, ఉపేందర్, నాగరాజు, గాజుల కుమార్, పిట్టల బాలరాజు, బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాన్ని మరో చోట నిర్మించాలి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రభుత్వ పాఠశాలలో కాకుండా మరో చోటకు మార్చాలని సోమవారం అఖిల పక్ష నాయకులు ఎంపీడీవో రాములుకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు దోనూరి నర్సిరెడ్డి, సుర్వి రాజు, బాత్క శేఖర్, గుండు జంగయ్య, చంద్రం, సుధాకర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి సహకరించాలని వినతి

భువనగిరి : నాయీబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి సహకరించాలని పలువురు నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించారు.

బీటీ రోడ్డు నిర్మించాలని..

బొమ్మలరామారం : మండలంలోని హాజీపూర్ గ్రామం నుంచి మండల కేంద్రం వరకు గల బీటీ రోడ్డు రెన్యూవల్ చేయడంతోపాటు బీరప్ప ఆలయం నుంచి మైలారం తండా దుర్గమ్మ ఆలయం వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఆ గ్రామస్తులు సోమవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాంరెడ్డి,సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

రాజాపేట : మండలంలోని నమిల మధిర గ్రామం పిట్టల గూడెంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, సత్యనారాయణ, భిక్షపతి, నరేష్, బాల రాజు, యాకయ్య,నర్సింగరావు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీ విత్తనాలు అందించాలి

ఆలేరురూరల్ : రైతులకు సబ్సిడీ విత్తనాలు అం

సంక్షిప్త సమాచారం

దించాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మావిడాల భిక్షపతి అన్నారు. సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో సోమయ్య, సహదేవ్, అడవయ్య, మోతిలాల్, స్వామి, శ్రీను, అమరేందర్‌రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

సంస్థాన్ నారాయణపురం: జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని వెళ్లకుండా సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఏపూరి సతీష్, యాదయ్య, బాలకృష్ణ, చంద్రారెడ్డి, నర్సింహ ఉన్నారు.

మహా సభల పోస్టర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట రూరల్: ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర 8వ మహా సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం మండలంలోని కాచారం గ్రామంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బేజాడీ కుమార్, ఆంజనేయులు, నరసింహులు, ఎల్లయ్య, మహేందర్, రాములు ఉన్నారు.

పంచాయతీ భవన నిర్మాణాలకు స్థల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్, పోతిరెడ్డిపల్లిలో గ్రామాల్లో నూతన పంచాయతీ భవన నిర్మాణాల కోసం సోమవారం తహసీల్దార్ ఎం.జయమ్మ, ఎంపీడీఓ బండారు యాదగిరి, పీఆర్ ఏఈ సునిత, ఆర్ఐ యాదగిరి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గనగాని మాధవిమల్లేశం గౌడ్, కోల సత్తయ్య గౌడ్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ, మురహరి

వలిగొండ : పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.

ఆలేరురూరల్ : తెలంగాణ ప్రాంతం పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ చింతకింది మురహరి ఎన్నికయ్యారు. అతడి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

చౌటుప్పల్ : తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా, రాష్ట్ర కమిటీలలో మండలానికి చెందిన పలువురికి చోటు లభించింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కందగట్ల భిక్షపతి, కార్యదర్శిగా గుర్రం పాండురంగం, జిల్లా ఉపాధ్యక్షుడిగా నల్ల నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల కృష్ణ, కార్యదర్శిగా కోడెం రాములు, సభ్యునిగా కర్నాటి శ్రీశైలం, యువజన జిల్లా అధ్యక్షుడిగా దోర్నాల గజేందర్ నియమితులయ్యారు. మండల అధ్యక్షుడిగా అమర్‌నాథ్, ప్రచార కార్యదర్శిగా సాయినాథ్‌లను నియమించారు.

ఆత్మకూరు(ఎం): పద్మశాలి సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా మండల కేంద్రానికి చెందిన ఎలగందుల శ్రీనువాస్‌ను నియమిస్తూ సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు నియామక పత్రాన్ని అందజేశారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పరీక్షలు

మోత్కూరు : క్రీడా పాఠశాలల్లో 4, 5 తరగతుల ప్రవేశం కోసం సోమవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. 4వ తరగతికి చరణ్‌రాజ్, 5వ తరగతికి చరణ్‌తేజ్, శృతి ఎంపికయ్యారని మండల విద్యాధికారి ఏపూరి శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు రాంరెడ్డి, యాదయ్య, ధనమ్మ, రామానుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా చైర్మన్ దాసరి పాండు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న నిర్వహించనున్న సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, పంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ జిల్లా సలహాదారుడు గణపతి రెడ్డి, జిల్లా కన్వీనర్లు పొట్ట యాదమ్మ, గడ్డం ఈశ్వర్ బందెల భిక్షం, మంద యాదగిరి, ఐలెయ్య, సిందెకి యాదగిరి, నర్సింహా, గణేష్, పరమేశ్ పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో విద్యార్థి ప్రతిభ

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన నాగం శేఖర్‌రెడ్డి కుమారుడు నాగం రాఘవేందర్‌రెడ్డి సోమవారం విడుదలైన నీట్–23 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 122 ర్యాంక్ సాధించి తన ప్రతిభను కనబరిచాడు. రాఘవేందర్‌ను తల్లిదండ్రులు, పలువురు గ్రామస్తులు అభినందించారు.

ట్రిపుల్ ఐటీలో విద్యార్థికి సీటు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదివిన మచ్చ సిరికి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు లభించిందని సోమవారం ప్రధానోపాధ్యాయుడు గాయం బాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం పట్ల మండల విద్యాధికారి కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.